ప్రజాశక్తి

సోమవారం 28 జులై 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

బోధనకు దూరం

- ఉపాధ్యాయులపై యాప్‌ల భారం
- బోధనేతర పనులతో సతమతం
- బడుల్లో తగ్గుతున్న విద్యా ప్రమాణాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యా విధానంలో మార్పు రాలేదు. సంస్కరణల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే యాప్‌లన్నీ రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించింది. పైగా గత ప్రభుత్వంలో ఉన్న యాప్‌ల కంటే ఇప్పుడు మరిన్ని యాప్‌లను ప్రవేశపెట్టింది. ఇవన్నీ ఒకే యాప్ కిందకు తీసుకొచ్చి తాము యాప్‌ల భారం తగ్గించామని అసత్య ప్రచారం చేస్తుంది ప్రభుత్వం.

ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థుల చదువులు గాడి తప్పుతున్నట్లు తెలుస్తోంది. పాఠశాలలు ప్రారంభమై సుమారు 45 రోజులు గడుస్తున్నా ఉపాధ్యాయులు తగినంత సమయాన్ని విద్యార్థులకు కేటాయించలేక పోతున్నారు. దీనివల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. జూన్‌లో జరిగిన ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు ఇప్పటికి సర్దుబాటు కాలేదు. ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులు బదిలీ అయిన స్థానాల్లో ఇప్పటికీ బాధ్యతలు చేపట్టలేదు. బదిలీలు జరిగి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందనే భావన సర్వత్రా నెలకొంది. దీనివల్ల ఉమ్మడి కృష్ణాజిల్లాలో దాదాపు 25 వేల మంది ఉపాధ్యాయులు రెండు నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కారణంగా మిగిలిపోయిన ఉపాధ్యాయులను క్లస్టర్ టీచర్లుగా నియమించారు. మరోవైపు శిక్షణలు ఇతర కార్యక్రమం వల్ల ఉపాధ్యాయులు పూర్తిగా పాఠాలు బోధించలేక పోతున్నారు. వీటన్నింటి ఫలితంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత దిగజారుతున్నాయి. ఇప్పటికే యోగా, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వంటి కార్యక్రమాల పేరుతో బోధనా సమయం ప్రభుత్వం వృథా చేసింది. అలాగే శిక్షణ పేరుతో పాఠశాల విధుల నుంచి ఉపాధ్యాయులను దూరం చేస్తోంది. డీఎస్సీ ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేసిన తరువాతే ఉద్యోగోన్నతులు పొందిన ఉఆపాధ్యాయులు, బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయుల పోస్టులకు సబంధించి 1,048 ఖాళీలు ఉండగా 1,213 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. నియామకాల్లో స్పష్టత లేక విద్యా వ్యవస్థలో గందరగోళం ఏర్పడింది. దీనివల్ల విద్యార్థుల చదు వులు అంతంతమాత్రంగా సాగుతున్నాయి. త్వరలో ఫార్మెటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు జరగనున్నాయి. అయితే ఉపాధ్యాయులు అందుబాటులో లేక, పాఠాలు బోధించక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలి
యుటిఎఫ్ కృష్ణాజిల్లా
ప్రధాన కార్యదర్శి బి.కనకరావు

విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధన కంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. ముఖ్యంగా (మిగతా 2లో)

ఎసిజి పోస్టు భర్తీ ఎప్పుడో?

- పది మాసాలైనా కదలిక లేని వైనం
- పాలనాపరమైన అంశాలపై ప్రభావం
- పట్టించుకోని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-విజయవాడ

ఎంతో ముఖ్యమైన, అత్యంత బాధ్యత కల్గిన విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) పోస్టు ఖాళీ అయ్యి ఏడాది కావస్తున్నా నేటికీ భర్తీ కాలేదు. దీంతో ఉన్న అధికారులపైనే భారం పడుతూ, పాలనాపరమైన కార్యకలాపాల్లో కొంత ఆలస్యం, గందరగోళ పరిస్థితులు ఎదురవుతున్నాయి. విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్-జనరల్ (ఎసిజి) పోస్టు విఎంసిలో అత్యంత కీలకమైనది. కమిషనర్ తరువాత స్థాయి పోస్టు. ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఈ పోస్టును భర్తీ చేయడంలో ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారనే విమర్శ లేకపోలేదు. ఈ పోస్టును అత్యవసరంగా భర్తీ చేయాలని కోరుతూ నగర కమిషనర్ ప్రభుత్వానికి పలు సార్లు లేఖ రాసినట్లుగా కూడా తెలిసింది. ఎంతో ముఖ్యమైన ఎసిజి పోస్టుతో పాటు ఇతర పలు విభాగాల ఉన్నతాధికారుల పోస్టులు మొన్నటి వరకు భర్తీ కాకపోవడం పట్ల ఇటీవల జరిగిన ప్రతి కౌన్సిల్ సమావేశంలో పార్టీలకతీతంగా కార్పొరేటర్లందరూ ఎప్పటి లోపు ముఖ్యమైన పోస్టుల్లో అధికారులను భర్తీ చేస్తారని ప్రభుత్వాన్ని నిలదీస్తున్న పరిస్తితి లేకపోలేదు. అయితే ఎంతో ప్రాధాన్యత, అత్యవసరమైన ఈ పోస్టుకు రావడానికి గత అనుభవాల రిత్యా చాలా మంది అయిష్టత వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఎసిజిగా గ్రూప్-1 స్థాయి అధికారి కావడంతో రాజకీయ వత్తిడులు, ఇతర అనేక కారణాల రిత్యా ఇక్కడకు రావడానికి విముఖత చూపుతున్నారనే చర్చ అధికారులు, ఉద్యోగుల్లో చర్చ జరుగుతుంది. అయితే ఇక్కడ ఎసిజిగా పని చేసిన మహేష్ గత ఏడాది సెప్టెంబర్ 25న రాయలసీమ జిల్లాల్లోని ఒక రెవెన్యూ డివిజన్‌కు ప్రమోషన్‌పై ఆర్‌డిఒగా వెళ్లిన విషయం తెలిసిందే. విఎంసి నుంచి ఈయన వెళ్లిపోయి దాదాపు పది మాసాలు అయింది. కానీ అప్పటి నుంచి నేటి వరకు కూడా ఆ పోస్టు భర్తీ కాకుండానే ఉంది. ఎసిజి బాధ్యతలను కూడా ప్రస్తుతం అదనపు కమిషనర్ (ప్రాజెక్టు)గా ఉన్న డాక్టర్ డి చంద్రశేఖర్ అతి కష్టంపై చూడాల్సి వస్తోంది. నగరపాలక సంస్థకు సంబంధించిన ఎస్టాబ్లిష్‌మెంట్, ఉద్యోగుల వేతనాలు, ఎ.ఇ స్థాయి నుంచి చీఫ్ ఇంజినీర్ వరకు, అలాగే ఇతర (మిగతా 2లో)

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు
- కృష్ణాజిల్లాలో పలుచోట్ల కరపత్రాలు పంపిణీ

...వార్తలు లోపలి పేజీల్లో

కంకిపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

వర్షం నీరు తరలింపునకు చర్యలు

- పారిశుధ్యం, దోమల నివారణకు అధిక ప్రాధాన్యత
- పంజా సెంటర్‌లో తృప్తి క్యాంటీన్ ఏర్పాటు
- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, రోడ్ల పక్కన ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా నిల్వ ఉన్న నీటిని తోడించి బయటకు పంపించడానికి ఆయా శాఖల అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ప్రజారోగ్య విభాగం అధికారులతో పాటు ఇంజినీరింగ్, ఇతర విభాగాల అధికారులు, సిబ్బందితో ముగ్గురు చొప్పున ఒక టీమ్‌ను, నగర వ్యాప్తంగా పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడా నీరు నిలబడకుండా చూస్తున్నామన్నారు. కృష్ణలంక, రాణిగారితోట, ఇతర మురికివాడల్లో వర్షాలకు మురుగు లేకుండా, దోమల నిర్మూలనకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. వర్షాల నేపథ్యంలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి తీసుకుంటున్న చర్యలపై కమిషనర్ 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: నీటిని తోడించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: ఇటీవల ఎన్నడూ లేని రీతిలో ఏకంగా వారం, పది రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరం మొత్తం ఏదో ఒక చోట నీరు నిలిచి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం పూర్వ నుంచి డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత, స్ట్రామ్ వాటర్ డ్రైయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం కురిసిన వర్షాలకు కొంత వరకు ప్రజలకు ఇబ్బందులు ఎదురయినా నగరపాలక సంస్థ అప్రమత్తమై ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయిన స్థలాలను గుర్తించడం, ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది, కార్మికులు మిషనరీని, మోటార్లను ఉపయోగించి వెంటనే తోడించి, ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇటువంటి ప్రక్రియ నగర వ్యాప్తంగా ఇంకా జరుగుతూనే ఉంది. నిలిచిపోయిన వర్షపునీటిని మొత్తాన్ని డ్రైయిన్ల ద్వారా, మిషన్ల ద్వారా బయటకు పంపించడం

మొదటి కర్తవ్యంగా తీసుకోవడం జరిగింది. ఇదే క్రమంలో డ్రైయిన్లలో డీ-సిల్టింగ్ పనులు కూడా క్రమం తప్పకుండా, రోజు వారీగా జరగాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మురికివాడలు, కాలువలు, డ్రైయిన్లు, కొండ ప్రాంతాలు తదితర ఏరియాల్లో దోమల నివారణకు ఫాగింగ్, యం ఎల్ ఆయిల్ పిచికారి, వీలు కాని ఏరియాల్లో డ్రోన్లు ద్వారా కూడా ఫాగింగ్ చేయడం జరుగుతుంది.

ప్రశ్న: ఏఏ ప్రాంతాల్లో నీరు నిలబడుతుంది?

జవాబు: నగర వ్యాప్తంగా నీరు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందిగా తయారయిందనే పాయింట్స్‌ను ఆయా విభాగాల (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

బోధనకు దూరం

యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేశాయి. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటూ ఒత్తిడి తీసుకువస్తోంది. అలాగే ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని '24' పనులు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారు. యాప్ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పంపించమంటున్నారు. బదిలీలు జరిగి నెల రోజులు గడచినా ఇప్పటికీ వేలాది మంది ఉపాధ్యాయులు రిలివింగ్‌కు నోచుకోలేదు. దీనివల్ల వేలాది పాఠశాలలు సింగిల్ టీచర్ స్కూళ్లుగానే పని చేస్తున్నాయి. పేరుకు ఐదుగురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పని చేస్తున్నారు. ఈ విధంగా ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉంది.

ఎసిజి పోస్టు భర్తీ ఎప్పుడో?

విభాగాల అధికారులు వేరే ప్రాంతం నుంచి బదిలీపై వచ్చి విఎంసిలో చేరాలంటే ముందుగా ఎసిజి సంతకం అయిన తరువాతనే...ఫైనల్‌గా కమిషనర్ సంతకం ద్వారా విఎంసిలో చేరతారు. విఎంసికి చెందిన అంశాలపై ప్రభుత్వానికి, ఇతర ఏ సంస్థలకయినా ఉత్తర ప్రత్యుత్తరాలు నడపాలన్నా ఎసిజి అవసరం ఉంది. ఇటువంటి అత్యంత కీలకమైన, ఎంతో బాధ్యత-ప్రాధాన్యత సంతరించుకున్న ఎసిజి పోస్టును పది మాసాలయినా భర్తీ చేయకపోవడంతో ఎసి ప్రాజెక్ట్స్ డాక్టర్ చంద్రశేఖర్‌పై అదనపు భారం పడుతుంది. అంతేగాక ఎసి ప్రాజెక్టు పనులతో పాటు ఎసిజి చూడాల్సిన పనులు కూడా (డబల్ వర్క్) ఒక్కరిమీదనే పడుతుండటంతో కొన్ని సందర్భాల్లో పాలనా పరంగా అత్యవసరంగా జరగాల్సిన కొన్నిఫైల్స్‌కు సంబంధించిన వర్క్ సకాలంలో ముందుకు సాగక, ఆగిపోతుందనే చర్చ విఎంసిలో లేకపోలేదు. ముఖ్యంగా కోర్టు కేసులకు సంబంధించి, ఉద్యోగుల వేతనాలు తదితర పలు రకాల పనులకు సంబంధించిన ఫైల్స్ రోజుల తరబడి ముందుకు సాగని వైనం విఎంసిలో నెలకొన్నట్లు సమాచారం. ఇద్దరు అధికారులు పర్యవేక్షించాల్సిన బాధ్యతలను ఎ.సి. ప్రాజెక్టు అధికారి ఎంతో సహనం, అనుభవంతో అతి కష్టంపై నెలల తరబడి నెట్టుకొస్తున్నా...అని వార్యంగా పలు సందర్భల్లో వర్క్‌లో స్తబ్దత నెలకొంటుందనే చర్చ లేకపోలేదు. పది మాసాల నుంచి ఇదే పరిస్తితి విఎంసిలో నెలకొన్న ఇటువంటి నేపథ్యంలో కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అత్యవసరంగా ఎసిజి పోస్టును భర్తీ చేయాలని నగర ప్రజలు, పౌర సమాజం డిమాండ్ చేస్తుంది.

వర్షం నీరు తరలింపునకు చర్యలు

అధికారులు, సిబ్బంది సమన్వయంతో గుర్తించడం జరిగింది. నగర వ్యాప్తంగా మూడు సర్కిల్స్‌లోని ఆయా డివిజన్ల పరిధిలో 40 పాయింట్స్ (స్టాగ్నేషన్ పాయింట్స్) ను గుర్తించడం జరిగింది. ఈ పాయింట్స్‌లోని ఒక్కొక్క ప్లేస్‌లో ముగ్గురు చొప్పున సిబ్బందిని ప్రత్యేకంగా ఉంచి ఎప్పటికప్పుడు ఎలర్ట్ చేసి,నిల్వ ఉన్న నీటిని తోడించడం జరుగుతుంది. సర్కిల్-1 పరిధిలో ఐదు పాయింట్స్, అలాగే సర్కిల్-2 లో 19, సర్కిల్-3 పరిధిలో 16 పాయింట్స్‌ను గుర్తించి, వీటి వద్ద అధికారులతో పాటు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశాం. ఇవే గాకుండా, ఎక్కడయితే నీరు నిలిచిపోయే మిగిలిన ప్లేస్‌ల్లో కూడా వర్షపునీటితో పాటు డ్రైయినేజీ నీటిని మొత్తాన్ని ఎక్కడా నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు తోడిస్తూ బయటకు పంపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: కొండ ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని కొండ ప్రాంతాలతో పాటు ఇతర లోలెవల్ ఏరియాల్లోని పేద ప్రజలు వర్షాల కారణంగా ఇబ్బందుల్లో చిక్కుకున్నా...ప్రమాదాలు పొంచి ఉన్నాయనే సూచనలు కనిపించినా...అటువంటి వారికి 50 పునరావాస కేంద్రాలను ముందస్తుగానే ఏర్పాటు చేస్తున్నాం. నగరంలోని కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, సచివాలయాలు తదితర ఇటువంటి సురక్షిత ఆవాసాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేగాక పునరావాస కేంద్రాలు, వాటి ఆవశ్యకత, వర్షాల్లో పొంచి ఉన్న ప్రమాదాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా ఒక ప్రత్యేక బృందంతో కూడిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు సిబ్బందితో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రమాదాల నుంచి దూరంగా సురక్షితంగా ప్రజలు ఉండటానికి వీలుగా ప్రచార కార్యక్రమం విఎంసి అధికారులు నిర్వహిస్తారు.

ప్రశ్న: తృప్తి క్యాంటిన్లు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని విజయవాడ, విశాఖ పట్టణాల్లో తృప్తి క్యాంటిన్లు ఏర్పాటు చేస్తున్నారు. సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు (ఎస్‌హెచ్‌జి) కొంత ఉపాధిగా ఉండటంతో పాటు తక్కువ ధరకు తృప్తిగా ఆకలి తీర్చుకునేందుకు వీలుగా ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తుంది. విజయవాడ నగరంలో పైలెట్ ప్రాజెక్టుగా తొలుత వన్‌టౌన్‌లోని పంజా సెంటర్‌లో ఏర్పాటు చేశాం. ఇదే రీతిలో నగరంలో మరో మూడు ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రజలు కూడా వీటిని ఆదరించి, వినియోగించుకోవాలి.

శక్తి యాప్‌పై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలు, బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు శక్తి యాప్, 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ మోసాల నివేదికల కోసం), 1098 (బాలల హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1073 (ట్రాఫిక్ సమాచారం కోసం), 101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తతంగా అవగాహన కల్పించడం ద్వారా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దేశంతో అడ్మిన్ డిసిపి కె.జి.వి.సరిత, మహిళా పోలీసు స్టేషన్ ఎసిపి టి.దైవ ప్రసాద్ పర్యవేక్షణలో నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు, బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాల గురించి శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుంది. ఆదివారం శక్తి టీం బంధాలు నగరంలోని వివిద ప్రదేశాలలోని మహిళలకు, యువతులతో మాట్లాడి శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాలను తెలియజేసి వారి ఫోన్ లలో శక్తి యాప్ లను డౌన్ లోడ్ చేయించడం, సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పొక్సో యాక్ట్, డయల్ 112, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

మలి విడతలో ఏడు గ్రామాలకే పరిమితం

రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా సిఆర్‌డిఏ రెండో విడత భూసమీకరణకి కొన్ని పరిమితులు నిర్ధేశించినట్టు తెలిసింది. మొత్తం 24 గ్రామాల్లో 44 వేల ఎకరాల భూములను సమీకరణలో తీసుకోవాలని తొలుత నిర్ణయించినా ఎక్కువ గ్రామాల్లో రైతుల నుంచి సానుకూలత రాకపోవడం వల్ల తొలి విడతలో ఏడు గ్రామాల్లో దాదాపు 20,494 ఎకరాలను సమీకరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. అమరావతి మండలం వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి (లేమల్లే), తుళ్లూరు మండలం వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లోని మొత్తం 20,494 ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. ఇందుకు సంబంధించి త్వరలో గ్రామాల వారీగా నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిసింది. 2015లో తుళ్లూరు మండలంలో మినహాయించిన వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలను మలివిడతలో సమీకరణకు ఎంపిక చేశారు. అయితే ఈ మూడు గ్రామాల రైతులు కూడా పూర్తిస్థాయిలో సమీకరణకు అంగీకరించలేదు. కొంత మంది 2015 లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలకి ఇప్పుడు ఉన్న భూముల ధరలకి తీవ్ర వ్యత్యాసం ఉందని రైతులు చెబుతున్నారు. రాజధాని 29 గ్రామాల్లో మెట్ట ప్రాంతాల్లో 10 ఏళ్ల క్రితం గరిష్టంగా రూ. 30లక్షల వరకు ఉండగా ప్రస్తుతం అమరావతి, తాడికొండ, పెదకాకాని మండలాల్లో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3కోట్ల వరకు పలుకుతున్నాయి. దీంతో ప్రస్తుతం ప్రభుత్వానికి భూములు ఇవ్వడానికి రైతులు వెనుకంజ వేస్తున్నారు. అంతేగాక 2015లో సమీకరణలో తీసుకున్న రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదని ముందు వారికి ఇచ్చిన తరువాత తాము భూములు ఇస్తామని రైతులు వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో మొత్తం 24 గ్రామాలలో ఒకేసారి హడావుడి,గందరగోళం సృష్టించడం కన్నా దశల వారీగా సమీకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైల్వే, జాతీయ రహదారి, అవుటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులకు అవసరం అయితే భూసేకరణ చేయాలని యోచిస్తున్నారు. కొంత మంది టిడిపి అనుకూల రైతులు భూములు ఇవ్వడానికి తాము సిద్ధమేనని అయితే రిటన్ బుల్ ప్లాట్ ల కేటాయింపు లో ప్యాకేజి పెంచాలని డిమాండ్ తెరపైకి తీసుకు వచ్చారు. 10 ఏళ్ల క్రితం ఉన్న ధరలను ప్రామాణికంగా తీసుకొని అప్పటి ప్యాకేజి నీ ఇప్పుడు అమలు చేయటం సరికాదని రైతులు వాపోతున్నారు. మలి విడత భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న వారిలో అన్ని పార్టీల వారు ఉన్నట్లు తాడికొండ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో సమాచారం రావడంతో ప్రభుత్వం తొలి విడత 7 గ్రామాలకు పరిమితం అయినట్టు చెబుతున్నారు. 29 గ్రామాల పరిధిలో రైతులకు కేటాయించిన 54 వేల రిటన్ బుల్ ప్లాట్లకు గతంలో కన్నా ధరలు తగ్గాయి. మలి విడతలో 44 వేల ఎకరాలను సమీకరణ ద్వారా తీసుకుంటారన్న సమాచారంతో రాజధాని గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. దీంతో రాజధాని రైతులు కూడా ఈ అంశంపై ప్రభుత్వ పెద్దలతో చర్చించారు. తమ భూముల ధరలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెలగపూడి, మందడం తదితర గ్రామాల్లో గత ఏడాది ఇదే సమయంలో గజం రూ.60 వేల నుంచి రూ.70వేలు ఉండగా ప్రస్తుతం ఈ ధర రూ.40 వేలనుంచి రూ.50 వేలకు తగ్గింది. అలాగే నెక్కలు, అనంతవరంలో గత ఏడాది రూ.40 వేలు ఉండగా ప్రస్తుతం రూ.25 వేల నుంచి రూ.30 వేలకు తగ్గింది. తుళ్లూరు తదితర గ్రామాల్లో రూ.30 వేలకు తగ్గింది. మలి విడత పూలింగ్ వల్ల ధరలు తగ్గాయని 2015లో భూములు ఇచ్చిన రైతులు వాపోతున్నారు. రాజధాని రైతుల నుంచి వత్తిడి, తాడికొండ మండలం రైతుల డిమాండ్ తదితర అంశాల నేపథ్యంలో మలివిడతలోనే తొలుత 7 గ్రామాలకు పరిమితం కావాలని నిర్ణయించారు.

(ఏ.వి.డి.శర్మ)

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5913 of 2023
Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] AndhraBank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) & Authorized Officer, ...Plaintiff
And
Sri. P. Ravi Kumar ...Defendant
To
Sri. P. Ravi Kumar, S/o. ChandraMouli, Aged about 44 years, Occ: Proprietor, R/o. D.No. 1-1, CPI, Oimma Road, Kanuru, Vijayawada, Andhra Pradesh -520007.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,99,209-33ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 13-08-2025.
In case of your failure to attend before the Court on 13-08-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, **HYDERABAD**-50.

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3366 of 2024
Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) & Authorized Officer, ...Plaintiff
And
Sri.B.Lakshmi Kanta Rao ...Defendant
To
Sri.B.Lakshmi Kanta Rao, S/o. Veerisetty, Aged about 57 Years, Occ: Employee, R/o. D.No.61-7/2-5/5, 1st Lane, Balaji Nagar, Krishnalanka, Vijayawada, A.P-520013.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,26,505-19ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 22-08-2025.
In case of your failure to attend before the Court on 22-08-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, **HYDERABAD**-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 1553 of 2022
Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) & Authorized Officer, ...Plaintiff
And
Barkathulla Baig ...Defendant
To
Barkathulla Baig, S/o. Zikriya Baig, Aged about 36 years, Occ:Business, R/o.H.No.74-6/5-7, Nehru Road, Ayyappanagar, Vijayawada, A.P-520007.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,64,895-34ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 22-08-2025.
In case of your failure to attend before the Court on 22-08-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, **HYDERABAD**-50.

రోడ్లపైకి పశువులను వదిలితే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి- మచిలీపట్నంఅర్బన్ : అకారణంగా పశువులను రోడ్లపైకి వదిలితే పశువుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని బందరు డిఎస్పి సిహెచ్ రాజా హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల అధికంగా జరిగిన రహదారి ప్రమాదాలు రోడ్లపై పశువులు అడ్డుగా రావడం వలన జరుగుతున్నాయని గుర్తించిన పిమ్మట ఈ మేరకు చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు సూచించారు. ఈ మధ్య కాలంలో కోన గ్రామానికి చెందిన కోమటి రంగయ్య అనే వ్యక్తి కోన నుండి పల్లె తుమ్మలపాలెం వెళ్లే క్రమంలో మధ్యలో ఉన్న వంతెన దాటుతూ ఉండగా రోడ్డుపై ఉన్న గేదెను గమనించక గుద్దడంతో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన గేద యజమానిపై కేసు నమోదు చేశామన్నారు. ఇకపై ఎవరైనా రహదారుల పైకి పశువులను వదిలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాక, వారినే పూర్తి బాధ్యులుగా చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి నాట్లు పూర్తవుతున్నందునా గన్నవరం నియోజకవర్గంలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం వ్యవసాయ శాఖ అధికారులు, నూతనంగా నియమితులైన పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులతో ఎరువుల డిమాండ్, సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పంటల సాగు వివరాలను ఎరువుల డిమాండ్, అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ఊపందుకున్నందున అన్ని రకాల రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల వ్యాపారం చేస్తున్న పిఎసిఎస్ లలో డిమాండ్ మేరకు ఎరువులు సరఫరా జరగకపోతే తన దష్టికి తీసుకురావాలని సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రసాయనిక ఎరువుల వాడకంపై రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఏవో బి.రంగనాథబాబు, ఉంగుటూరు ఏవో రమేష్, గన్నవరం ఏవో కే.శివప్రసాద్, విజయవాడ రూరల్ ఏవో కే.రఘురామ్, గన్నవరం టెక్నికల్ ఏవో ఏ. శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : జూలై 29,30 తేదీల్లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కష్ణాజిల్లా ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం పేర్కొన్నారు. ఆదివారం గుడివాడ సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కమిటీ సభ్యులు ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సమరం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా ప్లీనరీ సమావేశాలు ఈనెల 29,30 తేదీల్లో గుడివాడలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకురావడం ప్రధానంగా డిగ్రీలో మేజర్ మైనర్ విధానం తీసుకురావడంతో డిగ్రీ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని, దానితోపాటు ఇంటర్న్ షిప్ భారాన్ని కూడా విద్యార్థులపై మోపడంతో డిగ్రీలో విద్యార్థులు జాయిన్ కావడం లేదన్నారు. మొన్నటి దాకా అడ్మిషన్లు ప్రారంభించలేకపోవడం డిగ్రీ వ్యవస్థను ఏవిధంగా నిర్వీర్యం చేస్తుందో మనం అర్థం చేసుకోవచ్చన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా అధికారంలో రాగానే పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తాం, 77 జీవో రద్దు చేస్తాం అని చెప్పి సంవత్సర కాలం పాలనలో పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ కల్పించకపోవడం, 77 జీవో రద్దు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.జగన్, నాగేంద్ర, కమిటీ సభ్యులు పవన్, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రవీంద్రకు నివాళి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండల టిడిపి అధ్యక్షుడు సుదిమళ్ల రవీంద్ర ఆదివారం హఠన్మరణం చెందారు. దీంతో ఆయన స్వగ్రామం జగన్నాథపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రవీంద్ర భౌతికకాయాన్ని ఎమ్మెల్యే బోడే.ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీ రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, టీడీపీ నేతలు అనుమోలు ప్రభాకర్, తుమ్మల బుడ్డి, మండల టిడివి, జనసేన నాయకులు కార్యకర్తలు సందర్శించి నివాళులర్పించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా, ఇటీవలే మూడో సారి మండలం టీడీపీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టిన రవీంద్ర నెలలోపే మతి చెందడం పట్ల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సూదిమల్ల రవీంద్ర ప్రసాద్ భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారావు టి నరేష్, శాఖ కార్యదర్శి జాన్ మోజేష్‌లు కూడా సందర్శించి నివాళులర్పించారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : కంకిపాడు మండల టిడిపి అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సూదిమూళ్ల రవీంద్ర కు అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సురేంద్ర గుండెపోటుతో మతి చెందగా ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద రవీంద్ర చిత్రపటానికి టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, రాష్ట్ర తెలుగు రైతు సంఘం నాయకులు వల్లగోరు రాజేంద్ర పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు అన్నపురెడ్డి రామదాసు, లింగం బాబూరావు, వెంకటేశ్వరరావు, ఆదివిజయ్, గరికపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం కార్యక్రమం జరుగుతుందని, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న సిఐడి ఎస్‌పి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సిఐడి ఎస్పి దావరకొండ ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరిని ఆలయ సూపరింటెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు అందించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

ప్రజాశక్తి - గుడివాడ : రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ మహబూబ్ షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలోని పుట్లచెరువు రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని రైలు ఢీకొని మహిళ మరణించినట్లు తెలిపారు. మహిళకు సుమారు 60 వసంవత్సరాలు ఉంటుందన్నారు. మృతురాలి సమాచారం తెలిసిన వారు గుడివాడ రైల్వే పోలీసు స్టేషన్‌లో ఫోన్ నెంబర్ 94406 27570, 9866221412 సమాచారం తెలియజేయాలన్నారు.

తొమ్మిది మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి నిబానుపూడి గ్రామంలో కాల్వ గట్లపై అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట, చిత్తులాట శిబిరంపై సిఐ వి. సుభాకర్ స్వీయ పర్యవేక్షణలో జరిపిన దాడుల్లో 9 మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి రూ1 లక్ష53 వేల నగదు సీజ్ చేసినట్లు సీఐ సుభాకర్ తెలిపారు. నగదుతో పాటు గా 11 మోటార్ సైకిళ్ళు, రెండు కార్లు సీజ్ చేశామన్నారు. వీరిపై కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : కొన్ని సంఘ టనల వల్ల, దురుసుగా ప్రవర్తించి, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మంచి జీవితం గడిపి రౌడీషీటర్ అనే పదాన్ని తొలగించుకోవాలని 1టౌన్ సి.ఐ శ్రీనివాస్ సూచించారు. ఆదివారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సిఐ శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు.

సిపిఎం సభ్యుడు ఏసుపాదం మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం లోని కొయ్యగూరపాడుకు చెందిన సిపిఎం సభ్యులు జజ్జవరపు ఏసుపాదం (63) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారు జామున మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏసుపాదం భౌతిక కాయాన్ని మండల సిపిఎం కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరావు, సిపిఎం మండల నాయకులు, వెన్నూతల గ్రామ సర్పంచ్ టి వి రామ్మోహన్‌రావు సందర్శించి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో పార్టీ, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై జరిగిన పోరాటాల్లో ఏసుపాదం చురుకుగా పాల్గొనేవారన్నారు. అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి జగన్మోహనరావు, ఎస్ రాజా, ఎల్ వెంకటేశ్వరరావు, జె లాజరు, తోట జోజి బాబు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : ప్రతి ఒక్క వాహనదారుడు వాహన నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలని, అతివేగంగా వాహనాలు నడపవద్దని కోడూరు ఎస్సై కే చాణిక్య అన్నారు. ఆదివారం కోడూరు ప్రధాన సెంటర్‌తో పాటు పలు చోట్ల వాహనాలను తనిఖీలు నిర్వహించి, పెండింగ్ చలానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చాణిక్య మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులు వారి వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలను కూడా దగ్గర పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి ఎవరు కూడా వాహనాలు నడపవద్దని అన్నారు. ట్రైన్ ఎస్సై సిహెచ్ దివ్యప్రకాష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : మిస్సైల్ మాన్ , మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను నెరవేర్చేందుకు పేద విద్యార్థులను ఆదుకునేందుకు సేవా తత్పరులు ముందుకు రావాలని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు.స్టార్ స్కూలు లో ఆదివారం దివంగత మాజీ రాష్ట్రపతి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, జీవిత బీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శి జి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాబా ప్రసాద్ తో పాటు కష్ణాజిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పొట్లూరి వీర శేషగిరి రావు, కార్యదర్శి డా హసీంబేగ్,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు పి శ్రీరాం లు మాట్లాడుతూ కలాం ఆశించిన విధంగా నవ భారతాన్ని, ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞాన భారతాన్ని నిర్మించాలన్నారు. హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకులు దిట్టకవి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కరెడ్ల సుశీల, కారుమూరి రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షుడు బి అయ్యప్ప స్వామి తదితరులు కలాం జీవిత విశేషాలపై మాట్లాడారు. ప్రజాశక్తి-వల్లపల్లి : అబ్దుల్ కలాం అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి విజయ అకాడమీ డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ టి పద్మావతి, డాక్టర్ గోపాలం శివన్నారాయణ, విద్య అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అబ్దుల్ కలాం అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలు ఆయన జీవితం నిజంగా స్ఫూర్తిదాయకమని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం నిరుపేద తమిళ్ ముస్లిం కుటుంబంలో జన్మించి శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా దేశానికి విశిష్టమైన సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం అభిమానులు షేక్ సిలార్, అబ్దుల్ జబ్బార్, రావి రవి, మహమ్మద్ కరీముల్లా, పైడిపాముల కాశ్మీర్, షేక్ మోహిద్దీన్, గువ్వలత్తిన నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.



బందరులో నివాళులర్పిస్తున్న దృశ్యం

కాల్వ కట్ట వాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కాల్వ కట్ట ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, ఎన్నో ఏళ్లుగా నివసించేవారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సిపిఎం నగర నాయకులు వి.బి.రాజు అన్నారు. పటమట లంక గరికిపాటి వీధిలోని స్థానికులు చిన్నపాటి రాధా ఇంటి వద్ద స్థానిక సమస్యలపై ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 న కలెక్టరేట్ వద్ద స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గానూ స్థానిక సమస్యలపై అధ్యయనం నిర్వహించినట్లు తెలిపారు. 9వ డివిషన్ కాలువ కట్ట ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలివ్వాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కన్నా బాబ్జీ, నోహిత్, కృష్ణ, పి.మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్) సర్వసభ్య సమావేశం ఆదివారం కొండపల్లిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ అధ్యక్షతన కొండపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులను ప్రెస్‌క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ బాషా ప్రతిపాదించగా క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.
అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు గిరి కుమార్, కార్యదర్శిగా డేవిడ్, కోశాధికారిగా రాంబాబు, ఉపాధ్యక్షుడిగా నిశ్శంకర సురేష్, సహాయ కార్యదర్శిగా షేక్ రహీం, కార్యవర్గ సభ్యులుగా వెంకట్రావు, నాగరాజు, మురళి ఎన్నిక అయ్యారు.

క్రీడా ప్రాంగణంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోనే జివిజె జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల గ్రౌండ్‌లో వాకింగ్ ఫ్రెండ్స్ అందరం కలిసి 10 సిమెంటు బల్లాలు ఏర్పాటు చేశారు. సిమెంట్ బల్లాలు ఇచ్చిన దాతలు కొత్త రమేష్ కుమార్, మద్దుల జయ ప్రకాష్, చిన్న సీతారామకృష్ణ ప్రసాద్, సోగ్గాల ఉమామహేశ్వరరావు, తునికిపాటి వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల భారతి, తుమ్మేపల్లి హనుమంతరావు తదితరులు దాతలు వాకింగ్ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - నందిగామ : గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రహదారుల నిర్మాణాల కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. నందిగామ నుండి మధిర రోడ్డు వెళ్లే గ్రామాల్లో ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను బిగించి రోడ్లపై తిరగడం వల్ల రహదారులు ధ్వంసమవుతున్నాయి. దమ్ము చక్రాల ట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. దమ్ము చక్రాల వలస వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని సంబంధిత శాఖ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం లేదని విమర్శిస్తున్నారు. రోడ్లు ధ్వంసం అవుతున్న చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. దమ్ము చక్రాల ట్రాక్టర్ల వల్ల ఎంతో విలువైన తారు రోడ్డులకు రక్షణ లేకుండా పోయింది. రహదారులపై తిరిగితే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇటీవలే నందిగామ తహశీల్దార్ కార్యాలయంలో సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులతో జిల్లా రవాణా అధికారి సమావేశం ఏర్పాటుచేసి ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించినప్పటికీ, అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా ట్రాక్టర్లు నడిపించడం పట్ల అధికారుల పనితీరు యధారాజా.. తథా ప్రజా... అన్న చందాగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.



దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిప్పటంతో నందిగామలో ధ్వంసమవుతున్న రహదారులు

అచ్యుతానందన్‌కు నివాళి

విజయవాడ : ప్రముఖ నేత వి.ఎస్.అచ్యుతానందన్ చిత్రపటానికి ఆదివారం మధురానగర్ బోడి మునిరాజు గ్రంథాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు. నాయకులు ఎస్‌కె.షకీలా, పి.కృష్ణమూర్తి, స్థానిక నాయకులు బి.శివప్రసాద్ (చిన్న) మురళి తదితరులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ పురోగతికి ఎంతగానో కృషి చేశారని వారు పేర్కొన్నారు. 17 ఏళ్ల వయస్సులో కమ్యూనిస్ట్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమ నేతల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని వారు తెలిపారు.

బూత్ కమిటీ కన్వీనర్‌గా జయ రాంబాబు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాలతో రెడ్డిగూడెం మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరీ ఏకాభిప్రాయం మేరకు రెడ్డిగూడెం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల విభాగం కన్వీనర్ గా మాధు జయ రాంబాబును నియమించినట్లు నియోజకవర్గ బూత్ కమిటీల విభాగం అధ్యక్షులు మందా మధు బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబును వారు అభినందించారు. ఈకార్యక్రమంలో రెడ్డిగూడెం మండలం కన్వీనర్ కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, సుపులేటి.రమేష్ సత్యన్నారాయణ రెడ్డి శ్రీనివాసరావు, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

యాంటీ నార్కోటిక్ టీం విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ : ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్/ఈగల్ టీంల ప్రత్యేక బృందాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి మరియు ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశాలపై నిఘా పటిష్టం చేయడంతో పాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృందాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 163 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వారిలో 69 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేశారు. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 31 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించారు. ఈ క్రమంలో లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

కారు అద్దాలు ధ్వంసం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకుడు మాదినేని విక్రమ్ కారు అద్దాలను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న విక్రమ్ తన ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలను పగలగొట్టారు ఉదయం లేచి చూడగా కారు అద్దాలు పగిలిపోయి ఉన్నాయి. విక్రమ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తనకు అడ్డం తిరిగి తనపై దాడి చేయటానికి ప్రయత్నించారని వారే ఈ చర్యకు పాల్పడి ఉంటారని ఆయన అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. విక్రమ్ ఫిర్యాదు మేరకు పెనుగంచిప్రోలు ఎస్సై ఎమ్మెస్ కె.అర్జున్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముసురుతో అపరాలు, పెసరకు తెగుళ్ళు

ప్రజాశక్తి - కంచికచర్ల :
తొలకరి పంటగా సాగు చేసిన అపరాల పంటలకు తెగుళ్ళు సోకాయి. ముఖ్యంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో తొలకరి అపరాల పంటగా సాగు చేసిన పెసర పంటకు పసుపు పచ్చ తెగులు సోకింది. దీని ప్రభావం దిగుబడిపై తీవ్రంగా ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ ఏడాది జూన్ రెండో వారంలో సుమారు 4వేల ఎకరాల్లో తొలకరి పంటగా పెసర పంట సాగు చేశారు. పంట పెరుగుదలకు రైతులు ఎరువులు వేశారు. కలుపు తీయించి పురుగు మందులు పిచికారి చేశారు. పంట ఆశాజనకంగా ఉందనుకున్న దశలో ఉ నెల 22 నుండి కురిసిన భారీ వర్షాలకు పెసర పంట దెబ్బ తిన్నదని రైతులు అంటున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవటం వల్ల పొలాల్లో నీరు నిల్వ చేరింది. దీంతో పెసర పంటకు తెగుళ్ళు సోకాయి. ముఖ్యంగా పెసరలో పసుపు పచ్చ తెగులు సోకింది. నిన్న మొన్నటి వరకు అక్కడక్కడా పెసర ఆకులు పసుపు పచ్చగా కనబడ్డాయి. శని, ఆదివారం వర్షం తెరపి ఇవ్వటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే నిన్న మొన్నటి వరకు ఆకు పచ్చని రంగు లో ఉన్న పెసర ఆకులు పసుపు పచ్చ తెలుగు ప్రభావంతో ఆకులన్నీ పసుపు పచ్చగా కనబడ్డాయి. ప్రస్తుతం పెసర పంట పూత, పిందె దశలో ఉంది. ఇలాంటి సమయంలో పసుపు పచ్చ తెలుగు సోకటం వల్ల ఆకు క్రమంగా ఎండి, పూత పిందె కూడా రాలుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తెగులు ప్రభావం వల్ల దిగుబడి రాదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

సస్యరక్షణ చర్యలు చేయాలీ.. వ్యవసాయ అధికారులు

అధిక వర్షాల వల్ల పెసర పంటకు పసుపు పచ్చ తెగులు సోకిందని, దీని నివారణకు తక్షణం సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి విజయ్ కుమార్ తెలిపారు. పసుపు పచ్చ తెగులు నివారణకు ట్యాంక్ నీటిలో 19.19.19 ముందు 20 గ్రాములు, అలాగే ప్రొక్లెయిమ్. 04 గ్రాములు కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు.

ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ప్రమాదం

- అడుగడుగునా ప్లాస్టిక్ వ్యర్థాలు
- జీవన మనుగడ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి-చల్లపల్లి : రోజురోజుకీ పెరుగుతున్న యాంత్రిక జీవనంలో మానవాళికి ప్లాస్టిక్ వస్తువులను నిత్యావసర సరుకులుగా వాడుతున్నారు. ఆయా ప్లాస్టిక్ వస్తువులు వ్యర్థాలుగా మారడంతో ప్రజా జీవనం ప్రమాదంలో పడింది. ప్లాస్టిక్ వస్తువులను వాడరాదని ప్రభుత్వాలు అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సేవా సంస్థలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన ప్రజలలో స్పందన కరువైంది. ప్లాస్టిక్ వస్తువులను వాడటం మాడటం లేదు. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో కలిసిపోకుండా మలినాలుగా మారి ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి ప్లాస్టిక్ వ్యర్థాలను, పాలిథిన్ కవర్లను వాడరాదని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని అధికార యంత్రాంగం ప్రచార ఆర్భాటం ప్రచారానికే పరిమితవుతుంది. కొన్ని ప్రాంతాల్లో అధికార యంత్రాంగం తమదైన శైలిలో తనిఖీలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ నివారణకు చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ ప్లాస్టిక్ బాటిల్స్, పాలిథిన్ కవర్లను నిషేధించడంలో అటు పాలకవర్గాలు. ఇటు అధికార యంత్రాంగాలు విఫలమయ్యాయని వాదనలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. రహదారుల వెంట, డ్రైనేజీల్లో బహిరంగంగా పడవేయడంతో అవి కాస్త మురుగునీరు ముందుకు సాగకుండా అడ్డుగోడల నిలుస్తున్నాయి. వీటికి తోడు గాజు సీసాలు ఇతర మందు బాటిల్స్ సైతం డ్రైనేజీల్లో వేయడంతో వాటిని బయటకు తీసేందుకు పారిశుద్ధ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో కార్మికులు అంటురోగాల బారిన పడి తమ జీవితాల్ని కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు ప్రజలను చైతన్య పరిచేందుకు చేతి సంచులను సైతం పంపిణీ చేశారు. అదే స్ఫూర్తితో అధికారులు ప్లాస్టిక్ కవర్లపై నిషేధ విధించారు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేందుకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు కషి చేశారు. సంతలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ప్రజాచైతన్య ఒక్కటే ప్లాస్టిక్ ను నివారించగలరని నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ పాలకవర్గాలు, అధికార యంత్రాంగం అడుగులు వేయకపోవడం విస్మయానికి గురిచేస్తుంది ప్రజా ఆరోగ్య భద్రతలో భాగంగా పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నివారణకు చర్యలు చేపడుతూనే అంటూ రోగాల బారిన ప్రమాదకరమైన వ్యాధులు బారిన పడకుండా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలిగే పరిస్థితులు నెలకొని అవకాశం ఉంది. అందుకు ప్రజల్లో గ్రామ గ్రామాన వార్డుల్లోనూ చైతన్యం నింపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ప్రతి ఇంటి ప్రాంతంలోనూ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే నష్టాలను వివరించేలా ఇతర బ్యానర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.ప్రతి ఇంటికి మంచి ప్రభుత్వం, సుపరిపాలన తొలి అడుగు... అంటూ పథకాలను , ప్రజా దర్బార్ ఇతర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రచార ఆర్భాటం చేస్తున్న పాలకులు అధికారులు ప్లాస్టిక్ నివారణబి దానివల్ల కలిగే నష్టాలను వివరించేలా ముద్రించిన ప్రత్యేక బ్యానర్లను పోస్టర్లను కరపత్రాలను ముద్రించి నివాస పాంతాల్లోనూ,బహిరంగ ప్రదేశాల్లోనూ అంటించి, విస్తత ప్రచారం చేస్తే ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఓ అడుగు ముందుకు వేసినట్లు అనే అభిప్రాయం ప్రజల నుండి వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి ప్లాస్టిక్ భూతాన్ని తరిమెందుకు ప్రజల్లో చైతన్యం నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

డ్రైనేజీల్లో నీరుపారుదలకు అడ్డుపడుతున్న ప్లాస్టిక్

ఎపి ఎస్‌సి అభివృద్ధి సంక్షేమ కమిటీ చైర్మన్‌గా వర్ల

ప్రజాశక్తి - పామర్రు : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ అభివృద్ధి సంక్షేమ కమిటీ చైర్మన్గా పామర్రు నియోజకవర్గం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో పామర్రు నియోజకవర్గంలో టిడిపి శ్రేణుల్లో పండగ వాతావరణం నెలకొంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు వర్ల రామయ్య కుమారుడైన వర్ల కుమార్ రాజాకు ఈ పదవి రావడంపై పలువురు సీనియర్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరు పల్లి గణేష్,జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్ఛార్జి తాడిశెట్టి నరేష్,మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాస్,మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్,కార్యదర్శి ఈడే నాని,జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్, మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు,పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మంతెన రామాంజ నేయులు, అల్లం శెట్టి అంజిబాబు తదితరులు అభినందన తెలిపిన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : పామర్రు నియోజకవర్గ అభివద్ధికి ఎంతో కృషి చేస్తున్న పామర్రు ఎమ్మెల్యే వరల కుమార్ రాజాకు రాష్ట్ర ఎస్సీ కమిటీ అభివద్ధి చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా పమిడిముక్కల టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. అలాగే కష్ణాపురం నీటి సంఘం అధ్యక్షులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, గంట సురేష్, గురువింద పల్లి శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం, మరివాడ గ్రామ సర్పంచ్ పంపు గడవల ఫ్రాన్సిస్, లింగమనేని బాబురావు, కొల్లూరు బాబ్జి, అలీ అబ్బాస్‌లు కూడా అభినందనలు తెలిపారు.

వర్ల కుమార్ రాజా

డాక్టర్ బాబు సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నిరు పేదలకు ఇంటింటికీ అన్నదాన క్యారేజీలను అందించి సేవలు చేయటంలో గుడివాడ ఏఎంసీ మాజీ చైర్మన్ దివంగత కొసరాజు వెంకటాద్రి చౌదరి(డాక్టర్ బాబు) సేవలు ఎనలేనివని గుడ్లవల్లేరు ఎస్ఈ ఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు కొని యాడారు. డాక్టర్ బాబు జయంతి వేడుకలను ఆదివారం గుడ్లవల్లేరులో కూచికాయలపూడి మాజీ సర్పంచి, కొసరాజు సేవా సమితి అధినేత కొడాలి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు విగ్రహానికి వల్లభనేనితో పాటు మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొసరాజు అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి, మాజీ జెడ్పీటీసీ జంగం మోహనరావు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : సోలాక్ ఫౌండేషన్ అధినేత రెవరెండ్ పెరికే దేవదానం ఆధ్వర్యంలో ఘంటసాల మండలం లంకపల్లి చల్లపల్లి మండలం పాగోలు ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఆదివారం ఆయా గ్రామాలలోని ప్రార్థన ఆలయాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెరికె విజయ కుమారి సంఘస్తులు పాల్గొన్నారు

గన్నవరం వాకర్స్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు జిల్లాలోనే ఆదర్శమని వాకర్స్ అసోసియేషన్ జిల్లా గవర్నర్ ఎస్. సుబ్బారావు చెప్పారు. ఆదివారం రాత్రి గన్నవరం క్రీడా మైదా నంలో వాకర్స్ అసోసియేషన్ విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడా మైదానంలో వాకర్ల కోసం సుమారు రూ.25 లక్షల రూపాయలతో అభివద్ధి పనులు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. మంచి సంకల్పం, పట్టుదల కలిగిన కె.వి.ఆర్ కిషోర్, బి. కోటేశ్వరరావు, బాబురావు, తిరివీధి వెంకయ్య, ముక్కామల సుబ్బారావు లాంటి కార్యవర్గం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారని ఆయన కితాబిచ్చారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ లైటింగ్, వాలీబాల్ కోర్టుల వద్ద సెంటర్ లైటింగ్, చుట్టూ పచ్చదనంతో నిండేలా మొక్కలు, జిమ్, మంచినీటి బోర్వెల్, టాయిలెట్స్ వంటి సదుపాయాలు కల్పించిన కార్యవ ర్గాన్ని ఇక్కడే చూశామన్నారు. అందుకు అహర్నిశలు కషి చేస్తున్న అధ్యక్షులు కె.వి.ఆర్ కిషోర్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సీనియర్లు యం. సుబ్బారావు, చిమటా రామారావు, బాబురావు, రెడ్డి, ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం కెవిఆర్ కిషోర్, ముక్కామల సుబ్బారావులు ఒక్కొక్కరూ. 30 వేల రూపాయలు చెల్లించి సిల్వర్ డోనర్స్ గానూ, చిల్లపల్లి శ్రీనివాసరావు రూ. 10 వేలు చెల్లించి ఎంజిఎఫ్ మెంబర్ చేరారు.

కొండిపర్రులో 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఎస్సైవి. రాజేంద్రప్రసాద్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జూదం నిర్వహణ, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. సెల్ ఫోన్ల ద్వారా జరిగే ఆర్థిక మోసాలను ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివరించారు. అన్యాయం జరిగిన వారు ధైర్యంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసుకోవచ్చని, సామాన్య ప్రజల్లో పోలీసులు పట్ల స్నేహభావం తెచ్చేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు నూకారపు వీరాంజనేయులు, బూత్ కన్వీనర్ పసుపులేటి విజయ్ కుమార్, నాయకులు సువర్ణ రాజు పాల్గొన్నారు.

జడ్జికి అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో

కొండలమ్మ దేవస్థానంలో యాత్రికుల సందడి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారిని ఆదివారం సంధర్భంగా అధిక సంఖ్యలో యాత్రికులు దర్శనం చేసుకున్నారు. సుమారు 20 వేల పైగా యాత్రికులు అమ్మవారిని దర్శించు కున్నారు. అత్యధిక సంఖ్యలో అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానికి విచ్చే సిన యాత్రికులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చిత్తూరు జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు : చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక కొండలమ్మ అమ్మవారిని ఆదివారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మ వారి చిత్ర పటం, వస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.

సాయం అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గన్నవరం : మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మడుపల్లి బాలకష్ణమూర్తి ఆధ్వర్యంలో గన్నవరం ఆర్యవైశ్య కళ్యాణమండప లో ఆదివారం మెరిట్ విద్యార్థులకు ప్రథమ బహుమతి తిరివీధి ప్రజ్వల్ గాను 3000 రూ. చదువుల కీర్తనకు 2000 రూ. తిరువీధి శశిధర్‌కు రూ. 1000 ప్రోత్సాహంగా బహుమతిగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థి చదులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువులో రాణించి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వడ్లమన్నాటి వెంకట కష్ణమోహన్, ముక్కామల సుబ్బారావు గన్నె వెంకట్రావు, జిల్లా ఎంఈఎఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు పాల్గొన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం అరిసేపల్లి పంచాయతీ చిట్టిపాలెంలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో ప్రముఖ ప్రభుత్వ కంటి వైద్య నిపుణుడు, జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ భానుమూర్తి 140 మంది పరీక్షలు చేసి 15మంది కి కంటి ఆపరేషన్లు అవసరం అని గుర్తించి ,వాటిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రిఫర్ చేసి, అవసరం అయిన వారికి ఉచితంగా కళ్లజోళ్లు సమితి తరుపున పంపిణీ చేశారు. సమితి కన్వీనర్ పోతుకూరి ఆంజనేయులు,సమితి సేవాదళ్ సభ్యులు, చిట్టి పాలెం సర్పంచ్ రత్తయ్య పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని సత్యనారాయణపురం వాసి నారసాని శివ నూతన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వారి సోదరులు శ్రీరాం సాయిప్రసాద్, శ్రీరాం చిన్నబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తా సురేష్, గుత్తికొండ శ్రీనివాసరావు, ఏపూరి నాగశ్రీను, షేక్ షరీఫ్, పితాని హరినాథ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా వంతులైన విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో బహుజన సేవాసమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి సూర్యం అధ్యక్షతన ఆదివారం నందిగామ యాదవ బజారులో బహుజన సేవా సమితి కార్యాలయంలో రిజర్వేషన్స్ డే వేడుకలు నిర్వహించారు. పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను శాలువా కప్పి మెమెంటో ఇచ్చి సన్మానించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా బచ్చలకూర పుష్పరాజు, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు కామా ప్రభాకర్, పారా సురేష్, జాషువా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ కోట రవీంద్రనాథ్ మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు సమయం వృథా చేయకుండా జీవితంలో గొప్పగా స్థిరపడాలని వారిని దీవించారు. కార్యక్రమంలో యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్, కామ బాబురావు, మేడి చంద్రశేఖర్, కోట తంబి, ప్రత్తిపాటి సుదర్శన్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :
మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం10 వ వర్ధంతి వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ రైతువిభాగం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శులు కుప్పరెడ్డి వర ప్రసాద్ రెడ్డి, చాట్ల రాబర్ట్, నియోజకవర్గ పంచాయితీరాజ్ అధ్యక్షులు పసుపులేటి రమేష్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు మందా మధుబాబు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న కలాం విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వైసిపి జగ్గయ్యపేట ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఇతర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేరువేరుగా పూలమాలలు వేసి గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వార్డు కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు పాల్గొన్నారు.

లింగాల బ్రిడ్జిపై నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి - వత్సవాయి : లింగాల బ్రిడ్జిపై ఫ్లోరింగ్ చేసేటప్పుడు కృంగిపోవటంతో వర్షపు నీరు నిలబడిపోయింది. దీంతో వాహనాలు వెళ్లేటప్పుడు నీరు చింది పక్క వాహనదారులపై పడుతుంది. కుంగిపోయిన ప్రదేశంలో ఎక్కువ రోజులు నీళ్లు నిలబడితే లింగాల బ్రిడ్జిపై వేసిన ఫ్లోరింగ్ నీళ్ల నిలబడిన ఆ స్థానంలో తొందరగా పాడయ్యే అవకాశం ఉంది. అధికారుల సమన్వయ లోపం, పర్యవేక్షణ లోపంతో వంతెన పరిస్థితిపై ఎవరూ స్పందించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఫ్లోరింగ్ పర్యవేక్షణ లోపం వల్ల బ్రిడ్జిపై నీళ్ల నిలబడటంతో చేసిన పని అంతా వృథా అని ప్రజలు అంటున్నారు. కాజ్‌వే బ్రిడ్జికి సైడ్‌లు దిమ్మలు నిర్మించాల్సి ఉండగా అవి ఎత్తు లేకపోవడంతో రెండడుగుల మేర పాత రెయిలింగ్‌లకే నామమాత్రంగా దిమ్మెలు పోసి సరి చేశారు. రెయిలింగ్ (సైడ్ దిమ్మలు) ఎక్కువ ఎత్తు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆర్‌అండ్‌బిడిఈకి తెలిపినా పెడచెవిన పెట్టారని కొందరు చెబుతున్నారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం

సొమ్ము చేసుకుందామన్న లక్ష్యంతోనే పని చేశారు తప్ప పటిష్టంగా నిర్మిద్దాం అన్న ఆలోచనలు నిర్మించలేదని బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిలబడిపోయిన బయటికి పంపించే మార్గం ఏర్పాటు చేసి కుంగిపోయిన ప్రదేశంలో మళ్లీ ఫ్లోరింగ్ లాగాలని మండల ప్రజలు పాడుతున్నారు.

కవి సమ్మేళనం

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీలో ఆదివారం జరిగిన అమరావతి సాంస్కృతిక ఉత్సవంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో తిరువూరు మండలం మునుకుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఈ.భరతకుమారి, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాధుని శంకరాచారి కవితా గానం చేశారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించి మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. ఈకార్యక్రమం ఆద్యంతం కవితా గానాలతో దద్దరిల్లిందని భరత కుమారి తెలిపారు.

ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేత

జగ్గయ్యపేట : జానపద అకాడమి తొలి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణచే ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీలో నిర్వహించారు. అమరావతి ఔన్నత్యంపై జరిగిన కవి సమ్మేళనంలో చరిత్ర చెప్పిన సాక్ష్యం శీర్షికన కవితను మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన యువ కవి లింగనబోయిన హనుమంతరావు వినిపించారు. అనంతరం పెద్దలు పొట్లూరి హరికృష్ణ, గోళ్ళ నారాయణరావు, సరికొండ నరసింహరాజు, మేడిశెట్టి యోగేశ్వరరావు చేతుల మీదుగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామంలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి ప్రజలపై భారాలు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంటింటి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సర్వే చేపట్టి ప్రజలను మరింత చైతన్యవంతంగా చేయడంతో పాటు విద్యుత్ ఉద్యమంలో ప్రజల భాగవతం పోరాటం నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుజ్జు వీరయ్య, లాల్

అహ్మద్ గౌస్, విద్యా సంఘం నాయకులు రాజా రవి రాజేష్ పాల్గొన్నారు.

ఓరియంట్ ఎలక్ట్రిక్ నెక్స్ట్ జెన్ ఫ్యాన్ శ్రేణి విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్, తన నెక్స్ట్ జెన్ బిఎల్డిసి సీలింగ్ ఫ్యాన్ శ్రేణిని విడుదల చేసిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సింగ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. స్మార్ట్ వాయిస్ కంట్రోల్‌తో విస్పర్ క్వైట్ పనితీరును అందిస్తుందగా, బోల్డ్, వైబ్రెంట్ రంగులు, ఫినిషింగ్‌లలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చక్కని క్రీమ్ లాట్టే, డార్క్ ఆలివ్ నుంచి ఐస్ బ్లూ బోల్డ్ వైబ్రెన్సీ వరకు, ఈ శ్రేణి 40 పైగా రంగుల ఎంపికలతో అందుబాటులోకి వచ్చిందన్నారు. నేటి వివేకవంతమైన వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా, ఆధునిక జీవన ప్రదేశాల సౌందర్య సామర్థ్యాన్ని పెంచేందుకు రూపొందించినట్లు తెలిపారు. డిజైన్, సాంకేతికత విలక్షణమైన మిశ్రమాన్ని అందించేందుకు ఈ శ్రేణిని రూపొందించినట్లు ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఈఓ రవీంద్ర సింగ్ నేగి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చోరీకి గురైన 32 వాహనాలు రికవరీ: సిఐ

ప్రజాశక్తి - విజయవాడ : చోరీకి గురైన 32 వాహ నాలను రికవరీ చేసినట్లు సత్య నారాయణ పురం సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈమేరకు ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. సత్యనారాయణ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 39 వాహనాలు చోరీ అయినట్లు నమోదు అయిన ఫిర్యాదుల్లో 32 వాహనాలు రికవరీ చేసి, బాధితులకు అందించినట్లు తెలిపారు. సత్యనారాయణ పురంలోని అన్ని ప్రాంతాల్లోని సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు గట్టి నిఘా వ్యవస్థను రూపొందించామన్నారు. స్టేషన్ పరిధిలో నేరాలు చేయడానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాల ఆవరణలో కంపచెట్ల తొలగింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని పోచంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పోతనబోయిన నరసింహారావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో గల కంప చెట్లను విద్యా కమిటీ ఛైర్మన్ నరసింహారావు తన సొంత నిధులతో కంపచెట్లను తొలగించారు.

'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నర్సింహారావు ఆధ్వర్యంలో రికార్డింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్రమం నిర్వహించారు. కూటమి పాలనల్లో ప్రజలను ఎలా మోసం చేసారో గ్రామ ప్రజలకు క్యూఆర్ కోడ్ స్కానర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కరిసే ఇజ్రాయిల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల శ్రీనివాస్ గౌడ్, జిల్లా రైతు విభాగ కార్యదర్శి మోరే దుర్గాప్రసాద్, నియోజకవర్గ బీసీ సెల్ విభాగ అధ్యక్షులు జవ్వాజి నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు మెట్టు ఏడుకొండలు, మండల కార్యదర్శి, గద్దం రామకష్ణ, గొర్రెపాటి బుల్లయ్య, బండి ఆంజనేయులు, ఆశీర్వాదం, రాంబాబు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తిరువూరు : ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలకు ఆశపడి ఓట్లు వేసిన పేదలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకను ఎదుర్కొం టుందని వైసీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాసు ఆరోపించారు. చంద్రబాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్ర మాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల సమావేశం చలమాల సత్యనారాయణ అధ్యక్ష తన శాంతి నగర్‌లోని స్వామిదాస్ ఇంటి ఆవరణలో జరిగింది. ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, వైసిపి బీసీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కాలసాని నాగేశ్వరరావు, దుర్గగుడి మాజీ డైరెక్టర్ బాలకష్ణ నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

గన్నవరంలో...

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజా వేదిక ఆధ్వర్యంలో ముస్తాబాద్ గ్రామంలో విద్యుత్ ఛార్జీల నిలువు దోపిడీ ఆపాలని, ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ఆదాని స్మార్ట్ బాంబును ఇంట్లోకి రానీయద్దని, అదాని స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తే ప్రతిఘటించాలని ఆదివారం ముస్తాబాద్ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, రామచంద్ర జోషి, మల్లంపల్లి ఆంజనేయులు, కైలే ఏసుదాసు, అంకాలు ఇంటింటికి వెళ్లారు. మేచినేని విశ్వేశ్వరయ్య సెంటర్, గాంధీ బొమ్మ, ముస్లిం పేట, దక్షిణ బజార్ లో స్మార్ట్ మీటర్ల పై ప్రజలను చైతన్యపరిచారు.

ప్రజాశక్తి-మొవ్వ : విద్యుత్ చార్జీల నిలువ దోపిడీ ఆపాలని, ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో సంతకాల సేకరించారు. ఆగస్టు 5వ తేదీ మండల కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరి శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, సిఐటియు మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో ప్రజావేదిక నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు టి నరేష్, పీతా నాగేశ్వరావు, నడకుదురు వెంకటేశ్వరరావు, స్థానికులు పీత నాగభూషణం, నడకుదురు శివ, పీత పాపా, నడకుదురు శాంతి, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

ప్రజాశక్తి-కంకిపాడు : గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం గాలి కారణంగా కంకిపాడు మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు వంగి వైర్లు తెగి విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ పర్యవేక్షణలో కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు అండ్ అతని టీం 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించింది. దీంతో పలు గ్రామాల ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : టీడీపీ నాయకుడు తుమ్మల చంద్రశేఖర్(బుడ్డియ్య) పుట్టిన రోజు వేడుక ఉయ్యూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అభిమానులు సుందరయ్య నగర్లో కేక్ కట్ చేసి ఆయన తరపున పేదలు, వద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీచేశారు. పలువురు అభిమానులు, కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొని బుడ్డియకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

యూరియా కొరత లేకుండా చూడాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-మొవ్వ : నాట్లు వేసిన రైతులకు యూరియా అందుబాటులో లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్రం అన్నారు. మొవ్వ మండలంలోని చిన ముత్తేవిలో రావూరి అజయ్ భవన్‌లో ఆదివారం జరిగిన పత్రిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువులు షాపుల్లో యూరియాని షాపు యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్నారు. కాంప్లెక్స్, గుళికలు కొంటే గాని యూరియా ఇస్తామని నిబంధనలు పెడుతున్నారన్నారు. కోపరేటివ్ బ్యాంకుల్లో యూరియాని 250 రూపాయలకు వస్తుంటే ప్రైవేట్ షాపుల్లో 320 నుండి 350 వరకు యూరియా కట్టను అధిక ధరలు అమ్ముతున్నారన్నారు. కావున జిల్లాలో అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, రైతు సేవా కేంద్రాల్లో ప్రభుత్వం రైతులకు ఎరువులను సబ్సిడీ రేట్లకు అందించాలని డిమాండ్ చేశారు. ఎరువులు షాపుల్లో కత్రిమ కొరత సష్టిస్తున్న షాపులపై విజిలెన్స్, వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి బ్లాక్ మార్కెట్ అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, మొవ్వ మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : హెూప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పెదఓగిరాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 200 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ జాన్ డేవిడ్, పిజీషియన్ డాక్టర్ మీనాకుమారి, గైనకాలజిస్టు డాక్టర్ సమీర, హా స్పిటల్ సిబ్బంది పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జాన్ డేవిడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వ్యాధివచ్చిన తరువాత హాస్పిటల్కు వెళ్లడం కన్నా వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎముకలు, కీళ్ళ పటిష్టత కు తీసుకోవలసిన జాగ్రత్తలు సవివరంగా తెలియజేశారు.

తల్లిదండ్రుల దినోత్సవం

ప్రజాశక్తి-పామర్రు : మానవ సష్టికి కారకులైన తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించి సత్కరించుకోవాలని ఘంటసాల ఎన్టీఆర్ కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకష్ణ అన్నారు. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవంను పురస్కరించుకొని పామర్రులోని సీనియర్ వైద్యుడు లక్ష్మణరావు దంపతులకు కళాపీఠం ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం సభ్యులు పరిసే నాంచారయ్య,బొగ్గరపు సాయిబాబు, పాత్రికేయుడు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ఎన్ఆర్ఐ లిస్ట్ ఆఫ్ టెక్నాలజీ ఆగిరిపల్లి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగాధిపతి అయిన చింతా వెంకట మురళీకృష్ణకు గీతం యూనివర్సిటీ విశాఖ పట్నం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎనాల్సిస్ ఆఫ్ ఇంపాక్ట్ అఫ్ కాంటెక్చువల్ సెగ్మెంట్స్ ఆన్ ద ఓవరాల్ రేటింగ్ ఇన్ బిమల్టీ క్రైటీరియా ట్రావెల్ రికమండేషన్ అనే అంశంలో పరిశోధన చేసినందుకుగాను గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, గ్రామ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ వీరభద్ర రావు, మాజీ మాజీ డిసి చైర్మన్ సూరపనేని శివరామ ప్రసాద్, తాడేపల్లి ఉపసర్పంచ్ కొడాలి లక్ష్మణ్, మొవ్వ శ్రీరామమూర్తి తదితరులు మురళీకృష్ణను అభినందించారు.

పెనుముచ్చ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పెనుముచ్చ ట్రస్ట్ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అంగన్వాడీ టీచర్ నిర్మలజ్యోతి అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలంలోని పెనుముచ్చ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పెనముచ్చ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాగుచేసి అంగన్వాడి వారికి అప్పజెప్పారని నిర్మల అన్నారు. గతంలో బియ్యం పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు, రోడ్లు తాగునీరు సౌకర్యం అనేక కార్యక్రమాలు ట్రస్టు ద్వారా ఏర్పాటు చేశారన్నారు. అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు కల్పించిన ట్రస్ట్ సభ్యులైన మొవ్వ రాముకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోనీ అక్రేడిటేషన్ కలిగిన జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం సద్వినియోగం చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాల కులు యమ్.వెంకటేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం పొడిగిస్తూ తాజాగా జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు ఉప సంచాలకులు తెలిపారు. జిల్లాలో అక్రిడిటేషన్లను పొందిన వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం కింద రు.1250 www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా చెల్లించాలన్నారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ ప్రతులను మచిలీపట్నంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల సమాచార పౌర సంబంధాల శాఖ, ఉప సంచాలకుల కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ ఆరోగ్య పథకం ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు.

ఆటోస్టాండ్ దిమ్మె ఏర్పాటు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ-బంటుమిల్లి రోడ్‌లో ఆటో స్టాండ్ యూనియన్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత 26 సంవత్సరాలు నుంచి ఉన్న దిమ్మెని షాప్ యజమాని కూల్చడం ద్వారా మళ్ళీ ఆటో వర్కర్స్ అందరు కలిసి ఆటో స్టాండ్‌ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. చుట్టుపక్కల గ్రామాలైన మోటూరు, దొండపాడు, చౌటపల్లి శేరీదింటకుర్రు గ్రామాలకు ఆటోలు వెళ్లేందుకు స్టాండ్‌గా ఈ ప్రదేశంలో ఉండటం వల్ల ప్రజలు ప్రయాణించడానికి సదుపాయంగా ఉన్న ఆటో స్టాండ్‌ని కూల్చడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ప్రసాద్, అన్వర్, ప్రసాద్, కే శివ, ఎల్ సురేంద్ర ఏ విజయ్ కుమార్ తదితర ఆటో నాయకులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో 'సుపరిపాలన తొలిఅడుగు'

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఏడవ వార్డు ఎనిమిదో వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 8వ వార్డులో గల అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలదండలు వేసి అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్చురి దుర్గాప్రసాద్, బం డే రాఘవ ,మండలి రామ్మోహన్‌రావు, షేక్ బాబావాలి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏడవ వార్డులో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. డీసీ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అన్నపురెడ్డి రామదాసు, గుగ్గిలం శ్యామ్ లింగం బాబురావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మోడీ ఆదేశాలతో టిడిపి కూటమి ప్రభుత్వం ఇంటింటికి బిగుస్తున్న స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే ఆపాలని ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లన వెంటనే తొలగించాలని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం చిట్టినగర్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు అధ్యక్షులు జి.వెంకట్రావు, ఎఐటియుసి అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల రాష్ట్ర ప్రజలపై కరెంటు ఛార్జీలు రెట్టింపు అవుతాయని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టి గుట్టు చప్పుడు కాకుండా ప్రజలకు తెలియకుండానే దొంగచాటున మీటర్లను బిగించే ప్రయత్నం ప్రారంభించడానికి తప్పుపట్టారు. ఇప్పటికే బిగించిన మీటర్లు బిగించిన వినియోగదారులకు రెట్టింపు పైగా కరెంటు ఛార్జీలు పెరిగాయని ఈ వాస్తవాన్ని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గమనించాలని కోరారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో కరెంటు విద్యుత్తు మొత్తాన్ని అదాని తదితర ప్రైవేట్ కంపెనీలకు దారాదత్తం చేసే ఆలోచన దాగి ఉందని చెప్పారు. పూర్తి ప్రైవేటీకరణ అయిన తర్వాత స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారుల నుండి రాత్రిపూట కరెంట్‌కి మరింత ఛార్జీలను వడ్డించేందుకు సన్నాహాలు ప్రారంభించారని చెప్పారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్తిబాబు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఐక్యవేదిక చేయబోయే ప్రజా ఉద్యమాలకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపుదల స్మార్ట్ మీటర్ల బిగింపుకు ప్రయత్నం చేసిందని అప్పుడు ప్రతిపక్ష టిడిపి విమర్శించి స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని పిలుపునిచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టిడిపి మాట తప్పి స్మార్ట్ మీటర్లను దొంగచాటిని బిగించే ప్రయత్నాలు ప్రారంభించడం ప్రజలను వంచించటమే అవుతుందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల ఐదున జరిగే కరెంటు సబ్‌స్టేషన్ వద్ద ధర్నాకి పెద్ద ఎత్తున ప్రజలను కదిలించాలని అందుకు తగిన సనహాలను ప్రచారాలను సంతకాల సేకరణను చేపట్టాలని తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు జి.ఆదిలక్ష్మి, పి.దుర్గాంబ, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ సంఘాల నాయకులు ఇవి.నారాయణ, కె.రమణ, పైడయ్య, కె.వి రమణ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బధిరుల బ్యాడ్మింటన్‌లో కొండపల్లికి చెందిన నాగూర్ ప్రతిభ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బధిరుల ఇండియన్ డఫ్ ఎనేబుల్ ఫౌండేషన్ (డిఈఎఫ్) ఆధ్వర్యంలో జూలై 24 నుండి 26 వరకు చెన్నై, రాయపేటలోని వెస్లీ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా నిర్వహించిన డిఇ ఎఫ్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్.టి.టి.పి.ఎస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నాగూర్ పాషా తన అద్భుత ప్రతిభను ప్రదర్శించి ఫైనల్స్‌లో రన్నర్-అప్ స్థానం సాధించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులతో పోటీ పడుతూ ఫైనల్ వరకు ప్రవేశించిన నాగూర్ పాషా, చివరి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి రన్నర్-అప్‌గా నిలిచారు. ఈ విజయం సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా మెమెంటో ప్రదానం చేశారు. ఈ విజయం తర్వాత ఆదివారం నాగూర్ పాషా కొండపల్లికి చేరుకున్న సందర్భంగా స్థానికులు, సహోద్యోగులు, క్రీడాభిమానులు ఘన స్వాగతం పలికారు. పాషా సాధించిన ఈ గౌరవం మిగతా బధిరుల క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ముగిసిన మహిళా చదరంగ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జూనియర్స్ క్లబ్, ది విజయవాడ చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఆచార్య ఇన్‌స్టిట్యూట్‌లో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి మహిళ చదరంగం పోటీలు 7 రౌండ్లు పాటు ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అనే విధంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెస్ట్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ఎస్‌వికె దుర్గారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి చాలా మంచిదని మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. జ్ఞాపకశక్తి తెలివితేటలు అన్ని విషయాల్లో చురుగ్గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చదరంగం సంఘం అధ్యక్షులు ఎ.సురేష్, ఎం.ఐ.సి కాలేజ్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మగడ్డ శౌరయ్య, భవానీపురం ఎస్ఐ ఎన్.ప్రకాష్‌రావు, టోర్నమెంట్ అడ్వైజర్ డాక్టర్ జి.రాజేష్ పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

విజేతలు : అనకాపల్లి జిల్లాకు చెందిన భీమర శెట్టి శ్రావ్యశ్రీ 6.5/7 పాయింట్లతో ప్రథమ, కృష్ణా జిల్లాకు చెందిన ఉమెన్ ఫీడ్ మాస్టర్ పొట్లూరి సుప్రీత 6/7 పాయింట్లతో ద్వితీయ, ఎన్టీఆర్ జిల్లా కు చెందిన సిహెచ్ శర్వాణి 6/7 పాయింట్లతో తృతీయ, ఉమెన్స్ ఫీడ్ మాస్టర్ జి.లాస్య 5.5/7 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన మహిళా క్రీడాకారులను జాతీయ స్థాయి చదరంగం పోటీలకు మన ఆంధ్రప్రదేశ్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు మందుల రాజీవ్ తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఇంటర్నేషనల్ ఆర్బిటర్ యన్ఎం.ఫణి వ్యవహరించారు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలో ఏ ఉద్యోగ సంఘానికీ లేనంత చరిత్ర ఒక్క ఏపీ ఎన్జీజీఓకి మాత్రమే ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని సంఘం గౌరవ ప్రతిష్టను పెంచేలా బాధ్యతగా సంఘాన్ని బలోపేతం చేసుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలని మహిళా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేరేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఎపి ఎన్జీజీఓ మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్‌లోని ఎన్జీజిఓ హోమ్‌లో చైర్ పర్సన్ వి.నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం సంఘం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఎన్జీజీవోలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగుల సంఘాలలో మహిళా ఉద్యోగ సంఘం కీలకపాత్ర పోషించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. పిఆర్‌సి కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న అధ్యయన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని మహిళా ఉద్యోగుల సంఘం చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భారంగా మారిన అనవసరమైన యాప్స్ తొలగింపు అంశంలో ఉన్నతాధికారులను కోరతామన్నారు. ఉద్యోగులపై ఒత్తిళ్లు తగ్గించాలన్నారు. మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న కార్యాలయాలలో పరిశుభ్రత, ప్రత్యేకంగా టాయిలెట్ల ఏర్పాటు, నిర్వహణ విషయంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, మహిళా ఉద్యోగుల అవసరాలను దష్టిలో పెట్టుకొని వీటి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పంపించి, వాటి అమలుకు కృషి చేయాలని మహిళా విభాగ ప్రతినిధులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి.రమణ, రాష్ట్ర మహిళా విభాగం చైర్పర్సన్ నిర్మల కుమారి, కన్వీనర్ పి.మాధవి, కోశాధికారి శివలీల, కో కన్వీనర్ వి.వి.లలిలాంబ, రాష్ట్ర కార్యదర్శి బి.తులసి రత్నం, వివిధ జిల్లాల మహిళా నాయకులు, ఎఐఎస్ జిఇఎఫ్ మహిళ సబ్ కమిటీ కన్వీనర్ ఎం.రాజ్యలక్ష్మి, ఎఐఎస్జిఇఎఫ్ ఎన్ఇసి సభ్యురాలు వి.శాంత, క్యాపిటల్ సిటీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లోకల్, నాన్-లోకల్ నియమాల మార్పు తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమై డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు మొదలైన సమయంలో లోకల్, నాన్-లోకల్ నిబంధనల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిపిడిఎస్‌ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. 'రాష్ట్ర విభజన జరిగి 10 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనలను స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మే 15, 2025న ఉన్నత విద్యా శాఖ ద్వారా జి.ఓ. నెం. 21, 22, 23, 36ను జారీ చేసింది. ఈ జి.ఓ.లలో జి.ఓ. నెం. 36 ప్రకారం ఇంజినీరింగ్, మెడికల్, ఫార్మసీ కోర్సుల్లో 15 శాతం నాన్-లోకల్ కోటాను రద్దు చేసి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అన్ని సీట్లను లోకల్ విద్యార్థులకు కేటాయించారు. ఈ నిబంధన ప్రకారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలతో కూడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఎయు) రీజియన్, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు జిల్లాలతో కూడిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్‌వియు) రీజియన్‌లలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగు సంవత్సరాలు చదివిన విద్యార్థులు మాత్రమే లోకల్‌గా పరిగణించబడతారు. ఎస్‌వియు రీజియన్ నుంచి విజయవాడ (ఎయు) (రీజియన్)లో ఇంటర్ చదివిన వేలాది విద్యార్థులు రెండు ప్రాంతాల్లోనూ నాన్-లోకల్‌గా వర్గీకరించబడుతున్నారు. దీనివల్ల సుమారు 7 వేల ఇంజినీరింగ్, అనేక నీట్ అభ్యర్థులు 85శాతం రాష్ట్ర కోటా సీట్లకు అర్హత కోల్పోతున్నారు. ఎస్‌వియు రీజియన్‌లో కోచింగ్ సౌకర్యాలు పరిమితమైనందున దశాబ్దాలుగా విద్యార్థులు ఎపి ఇఎపిసెట్, నీట్ పరీక్షల కోసం విజయవాడకు వచ్చి చదువుకుంటున్నారు. అయినప్పటికీ జి.ఓ. నెం.36 వల్ల వారు రాష్ట్ర కోటా సీట్లకు అనర్హులవుతున్నారు. దీనివల్ల మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర కోటా సీట్లు కోల్పోవడంతో విద్యార్థులు ఖరీదైన ప్రైవేట్ కళాశాలలపై ఆధారపడవలసి వస్తోంది. ఇది ఎస్‌వియు రీజియన్‌లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై అధిక ఆర్థిక భారాన్ని మోపుతోంది' అన్నారు. ఎయు, ఎస్‌వియు రీజియన్‌ల మధ్య చదివిన విద్యార్థులను లోకల్‌గా గుర్తించేలా నిబంధనలను సవరించాలని, 2025-26 విద్యా సంవత్సరం కోసం ఇప్పటికే ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మినహాయింపు, లేదా ట్రాన్సిషనల్ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎపిఎస్‌సిహెచ్ఇ, వైఎస్ఆర్‌యుహెచ్ఎస్ ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసి, మెరుగైన కౌన్సెలింగ్ సౌకర్యాలను అందించి, విద్యార్థులకు న్యాయమైన విద్యావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సామ్‌సంగ్ గెలాక్సీ విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన గెలాక్సీ స్మార్ట్ ఫోన్, పరికరాలు విక్రయాలు ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ కె.ఈశ్వర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఏడో తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్ఇతో పాటు గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, జెడ్ ఫ్లిప్ 7ఎఫ్ఇ, గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లు సమీప రిటైల్ అవుట్ లెట్‌లలో అందు బాటులో ఉంటాయని తెలిపారు. వినియోగ దారులు సాంసంగ్ డాట్ కామ్, ద్వారా లేదా శాంసంగ్ షోరూం నందు లేదా అన్ని ఎలెక్ట్రాన్ షోరూంలలో కూడా ఈ పరికరా లను కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఏపీ హై కోర్ట్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సతీసమేతంగా విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆదివారం ఇంద్రకీలాద్రి విచ్చేసిన ధీరజ్ సింగ్ దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె.సీనానాయక్, పండితులు వేద మంత్రోచ్చారణలు, మేళ తాళాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో పండితులు వేద స్వస్తి అందజేయగా, ఇఒ శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, పట్టు వస్త్రాలు, ప్రసాదం బహూకరించారు. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం, అద్దాల మండపం దర్శించారు. ఇంద్రకీలాద్రి పైన దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఈవో వివరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - విజయవాడ : రౌడీషీటర్లకు, లా అండ్ ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు ఆదివారం పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాల్లో పాల్గొనడం చేయరాదని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.